

రాములు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

## బాధిత కుటుంబానికి పరామర్శ

ఇబ్రహీంపట్నం, మార్చి 1 : బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ బుట్టి రాములు మృతి బాధాకరమని బీఆర్‌ఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఉదయం బుట్టి రాములు గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలుసుకున్న కిషన్‌రెడ్డితో పాటు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి, సత్తువెంకటరమణారెడ్డితో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు.

## చలివేంద్రం ప్రారంభం

కొందుర్గు, మార్చి 1 : మండలంలోని రామచంద్రాపూర్ గేటువద్ద దివంగత మధుసూదన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు బీఆర్‌ఎస్ నేత రవీందర్‌రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డితో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రారంభించారు. వీరితోపాటు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, హఫీజ్, రామకృష్ణ, బంధులాల్, రాజారామేశ్వర్‌రెడ్డి, రామచందర్, నర్సింహులు, గోపాల్‌నాయక్, నర్సింహారెడ్డి, ఆంజనేయులు, శేఖర్, బుచ్చయ్య, ప్రేమ్, కుమార్, సత్యప్రమోద్, రాములు ఉన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి

చేవెళ్లటౌన్, మార్చి 1: చేవెళ్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. భగత్‌సింగ్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10లక్షలు మంజూరు చేసినందుకు శనివారం చేవెళ్ల క్యాంపు కార్యాలయంలో భగత్‌సింగ్ కాలనీవాసులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, గుడిమల్కాపూర్ డైరెక్టర్ యాదగిరి, ముడిమ్యాల పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, భగత్‌సింగ్ కాలని వాసులు శ్రీనివాస్, సాయి, పాండు, కృష్ణ ఉన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



సీసీ కెమెరాలను ప్రారంభించిన బీఆర్‌ఎస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్, ఎస్‌ఐ శ్రీనివాస్

కొత్తూరు, మార్చి 1: సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీనివాస్‌గౌడ్, దేవేందర్‌యాదవ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండాలోని ఆంజనేయస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ యువ నాయకుడు రవినాయక్ ఆర్థిక సహకారంతో ఏర్పాటు సీసీ కెమెరాలను శనివారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తూరు పోలీస్టేషన్ ఎస్‌ఐ జి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్తూరులోని అన్ని ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సోమ్లానాయక్. కృష్ణయ్య, కృష్ణ, రాజేందర్, సిటీ కేబుల్ వెంకటేశ్, గోపాల్‌నాయక్, రెడ్యానాయక్, శంకర్‌నాయక్, నాయక్, శ్రీనునాయక్, బాలునాయక్, బండిసాయి పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక భారత రాజ్యాంగం

**మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**కొత్తపేటలో రాజ్యాంగ స్థూపం ఆవిష్కరణ**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కేశంపేట, మార్చి 1: అణగారిన వర్గాల గొంతుక భారత రాజ్యాంగమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. కేశంపేట మండలం కొత్తపేట గ్రామంలో నిర్మించిన భారత రాజ్యాంగ స్థూపాన్ని ధర్మసమాజ్‌పార్టీ వ్యవస్థాపకుడు విశారధన్ మహారాజ్‌తో కలిసి మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శుక్రవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని మనకు అందించారన్నారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, హక్కులు కల్పిస్తూనే బాధ్యతలను సైతం ఇచ్చిందని, బాధ్యతలను గుర్తించి రాజ్యాంగానికి విధేయతగా ఉండాలన్నారు. సామాన్య పౌరుడి నుంచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వరకూ అందరూ రాజ్యాంగానికి లోబడి పని చేయాల్సి ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కొత్తపేట మాజీ సర్పంచ్‌లు నవీన్‌కుమార్, బజారయ్య, జగదీశ్వర్, మాజీ ఎంపీటీసీ మల్లేశ్‌యాదవ్, కోఆప్షన్ మాజీ సభ్యులు జమాల్‌ఖాన్, బీఆర్‌ఎస్ నాయకులు లక్ష్మయ్య, జగన్‌రెడ్డి, సాయిలు, భాస్కర్, కాకునూరు కృష్ణ, అంజయ్య, పరశురాములు, వెంకటేశ్, మహేశ్, ధర్మసమాజ్‌పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్తీకల్లు రవాణా చేస్తే చర్యలు



కల్లు వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ బద్యానాథ్‌చౌహాన్, సిబ్బంది

కడ్తాల్, మార్చి 1: కల్తీకల్లు రవాణా చేసే చట్టపరమైన చర్యలు తప్పవని ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్యానాథ్‌చౌహాన్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని మైసిగండి గ్రామ శివారులో హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై, ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల నుంచి హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలకు కల్లు రవాణా చేసే వాహనాలను తనిఖీ చేశారు. ఆయా వాహనాల నుంచి సేకరించిన కల్లును పరీక్షించి, కల్తీ జరుగలేదని సీఐ తెలిపారు. కల్లు సరఫరా చేసే వారు కల్తీ చేస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. తనిఖీలో ఆమనగల్లు ఎక్సైజ్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థుల కంటి పరీక్షల కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

## ముగిసిన కంటి పరీక్షలు

షాద్‌నగర్‌టౌన్, మార్చి 1: ప్రభుత్వం షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం(ఆర్‌బీఎస్‌కే) టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న కంటి పరీక్షల కార్యక్రమం ముగిసిందని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఈ కార్యక్రమాన్ని దవాఖాన సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించి మాట్లాడారు. 11రోజులపాటు కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. కంటి అద్దాలు అవసరమున్న విద్యార్థులకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు విష్ణువర్ధన్‌రెడ్డి, మాధవీలత, విజయలక్ష్మి, సౌజన్య, పద్మలత, పుష్పలత, ఆప్తమాలజిస్టులు రమేష్, నరేందర్‌రెడ్డి, చంద్రశేఖర్, ఆర్‌బీఎస్‌కే వైద్యులు విజయలక్ష్మి, బర్కతుల్లా, ప్రియాంక, సనా, శ్రీకాంత్, ఉజ్వల, రాగిణి, కార్తీక్, సంధ్య, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఫార్మాసిస్టులు లోక్‌నాథ్, అన్నపూర్ణ, హర్షిని, చిరంజీవి, ఏఎన్‌ఎంలు సునీత, జ్యోతి, విజయలక్ష్మి, అనిత, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణను అలవర్చుకోవాలి



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల వైస్‌చైర్మన్ కోహ్లీ

ఇబ్రహీంపట్నం, మార్చి 1 : అంకిత భావం, క్రమశిక్షణను విద్యార్థులు అలవర్చుకోవాలని గురునానక్ విద్యాసంస్థల వైస్‌చైర్మన్ గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ అన్నారు. 12వ జాతీయ గోకార్ట్ డిజైన్ చాలెంజ్‌లో ఎలక్ట్రిక్ వెహికిల్ విభాగంలో రన్నరప్ స్థానాన్ని సాధించటం ద్వారా విద్యాసంస్థల మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాన్ని, వినూత్న ప్రతిభను ప్రదర్శించారు. కోయంబత్తూరులోని కారీ మోటార్ స్పీడ్ వేలో ఐఎస్ఈ మోటార్ స్పోర్ట్స్ ఉత్తరప్రదేశ్ నిర్వహించిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 80 ఉత్తమ ఇంజినీరింగ్ కళాశాలలు పాల్గొనగా, కోయంబత్తూరులోని కుమారగురు కాలేజ్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఈజీ రేసింగ్ టీమ్ విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను శనివారం కళాశాల ఆవరణలో గగన్‌దీప్‌సింగ్ కోహ్లీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి, సాంకేతికతతో తమ భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ సైనీ, డైరెక్టర్లు శ్రీనివాసగుప్తా, ప్రిన్సిపాల్ వెంకట్‌రావు, శ్రీనాథ్‌రెడ్డి ఉన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



కడ్తాల్ : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఆమనగల్లు : విద్యార్థులతో మండల విద్యాధికారి పాండు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

కడ్తాల్, మార్చి 1: మండల పరిధిలోని ఏక్వాయిపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం స్వపరిపాలనలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాసులు, పాఠశాల హెచ్‌ఎం రాజు, ఏఏపీసీ చైర్మన్ కౌసల్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ఆమనగలు :** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి యూ.పి.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపురులను అలరించాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పాండు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## శుభాకాంక్షల వెల్లువ

కడ్తాల్, మార్చి 1: బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం తలకొండపల్లి మండలానికి చెందిన పలువురు నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. వీరిలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వంశీ ఉన్నారు.

**చేవెళ్ల రూరల్ :** శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్, మండల బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గమనిక...ఒక్క రెడ్డిపల్లి చిన్న గ్రామంలో మోర శ్రీనివాస్ 25 పేపర్‌లకు చందాలు కట్టి పేపర్ గ్రామంలో వేయిస్తున్నారు సర్. దయ చేసి పోటోతో వార్త పెట్టగలరు

**మొయినాబాద్ :** బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డికి శనివారం మొయినాబాద్ మండల పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్‌యాదవ్, ఎంపీటీసీ ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ స్వప్న, నాయకులు అంజయ్యగౌడ్, పరమేశ్, సునీల్ ఉన్నారు.

## అధిక వడ్డీల పేరుతో కుచ్చుటోపీ

ఆమనగల్లు, మార్చి 1: అధిక వడ్డీ ఇస్తానని, చిట్టీల పేరుతో డబ్బులు వసూలు చేసి అమాయక జనానికి కుచ్చుటోపీ పెట్టాడో ప్రభుత్వ ఉపాధ్యాయుడు. ఈ ఘటన ఆమనగల్లు పట్టణంలో జరిగింది. సీఐ ప్రమోద్‌కుమార్ కథనం ప్రకారం.. ఆమనగల్లు పట్టణానికి చెందిన పాలాది కిషోర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు. భార్య శ్రీ లక్ష్మీతో కలిసి చిట్టీల వ్యాపారంతో పాటు అధిక వడ్డీ ఇస్తామని జనం వద్ద డబ్బులు వసూలు చేసి జనాన్ని బురిడీ కొట్టించారు. వీరు చిట్టీల దందా చేసి ప్రజలతో చిట్టీ వేయించుకున్నారు. చిట్టీ వేసిన వారికి తిరిగి డబ్బులు చెల్లించకుండా తిరిగి డిపాజిట్ల రూపంలో వారివద్దే ఉంచుకుని అధిక వడ్డీ ఇస్తామని నమ్మించి ప్రజలను మోసం చేశారు. శనివారం బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, కోటి రుపాయాలకుపైగా మోసం చేసినట్లు ఒప్పుకున్నట్లు సీఐ తెలిపారు. కిషోర్ ఆయన భార్య శ్రీలక్ష్మి ఇద్దరిపై కేసు నమోదు చేసుకుని చర్లపల్లి జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు.

## కారోబార్, బిల్ కలెక్టర్ల కమిటీ ఎన్నిక

కేశంపేట, మార్చి 1: కేశంపేట మండల కారోబార్, బిల్ కలెక్టర్ల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జంగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మండల కమిటీ అధ్యక్షుడిగా వెంకటాపురం రవి, ఉపాధ్యక్షుడిగా పాండు, కార్యదర్శిగా ఉపేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు, కోశాధికారిగా కృష్ణ, అధికార ప్రతినిధిగా రాజేశ్వర్, సలహాదారులుగా యాదయ్య, శివ, రమేశ్, మురళీ, ఆంజనేయులు, శ్రావణ్, శ్రీనులను ఎన్నుకున్నారు.

## చెరువులో పడి మహిళ మృతి

షాద్‌నగర్, మార్చి 1: చెరువులో పడి మహిళ మృతి చెందిన ఘటన ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని భీమారం గ్రామంలో వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. భీమారం పంచాయతీ పరిధిలోని ఊరెనికితండాకు చెందిన జమున(45) కొంతకాలంగా మద్యానికి బానిసగా మారిందని, ఈ విషయమై కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటిని నుంచి శుక్రవారం రాత్రి వెళ్లిపోయిందన్నారు. మరుసటిరోజు ఉదయం గ్రామంలోని చెరువులో శవమై తేలిందని, ఈ విషయాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు, స్థానికులు జమున మృతదేహాన్ని బయటకు తీశారన్నారు. మృతురాలికి ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తెకు ఈ నెల 6న వివాహం జరుగాల్సి ఉందని, పెళ్లింట విషాదం చోటు చేసుకోవడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. ఘటనా స్థలాన్ని షాద్‌నగర్ పోలీసులు సందర్శించి పంచనామా నిర్వహించారు.

# అమరుల త్యాగం మరవలేనిది



కడ్తాల్ : అమరుల వీరుల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

కడ్తాల్, మార్చి 1: ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన అమరుల త్యాగం మరవలేనిదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ అన్నారు. శనివారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ అమరవీరుల చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ మాదిగ, మండల అధ్యక్షుడు శ్రీను మాదిగ, నాయకులు కుమార్, గణేశ్, యాదయ్య, నర్సింహ, శేఖర్, గోపాల్, శ్రీశైలం, రజనీకాంత్, సురేశ్, రాజు, శరత్, సంజీవ, ఉపేందర్, బాలస్వామి, మహేశ్ పాల్గొన్నారు.

**అమరుల ఆశయాలే లక్ష్యం**

కేశంపేట : వర్గీకరణ అమలుకోసం అసువులు బాసిన అమరుల ఆశయాలే తమ అంతిమలక్ష్యమని ఎమ్మార్పీఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు శ్రీను అన్నారు. కేశంపేట మండల కేంద్రంలోని ముఖ్యకూడలిలో వర్గీకరణ సమరంలో అమరులైన వీరుల చిత్రపటాలకు శనివారం నివాళులర్పించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో కిష్టయ్య, సురేశ్, రామచంద్రయ్య, మల్లయ్య, రమేశ్, మల్లేశ్, నాగేశ్, భిక్షపతి, యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

**రిజర్వేషన్లు సాధించి అమరులకు అంకితం చేస్తాం**

మొయినాబాద్ : మాదిగల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. వారి చిత్ర పటాలకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌మాదిగ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్‌కుమార్, భాస్కర్, ప్రేమ్‌కుమార్, రాజు, కుమార్, రాజు, శివకుమార్, మల్లేశ్, రామచందర్, లక్ష్మణ్, మహేశ్, రవి, అజయ్, నరేందర్ పాల్గొన్నారు.

**నందిగామలో..**

నందిగామ : ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అశోక్ ఆధ్వర్యంలో నందిగామలో అమరవీరుల చిత్రపటాలకు పూలమలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీను, రమేశ్, వెంకటయ్య, రాములు పాల్గొన్నారు.

**ఆమనగల్లు :** ఆమనగల్లులో శనివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ల సాధనలో అశువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించారు.

# యువతీయువకులకు ఉద్యోగ కల్పనే లక్ష్యం



మాట్లాడుతున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తదితరులు

ఆదిబట్ల, మార్చి 1: ప్రతి నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ కల్పనే తమ లక్ష్యమని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగుళూరు లోని ఓ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు వారు ముఖ్యఅతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో 30 కంపెనీలు పాల్గొన్నాయని, 4వేల మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ యువజన నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

ఆదిబట్ల, మార్చి 1: లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఓ ఇంజినీరింగ్ విద్యార్థి మృతి చెందగా మరో ఇంజినీరింగ్ విద్యార్థికి తీవ్ర గాయాలైన ఘటన ఆదిబట్ల పోలీస స్టేషన పరిధిలో శనివారం చోటు చేసుకుంది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బైరామాల్‌గూడ, సాగర్‌ఎన్‌క్లేవ్, రెడ్డికాలనికి చెందిన మనోజ్‌రెడ్డి (19) ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని మంగళ్‌పల్లిలోని భారత్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యను అభ్యసిస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే తన స్నేహితుడు అన్వేషిత్ రెడ్డితో కలిసి తన స్కూటీ పై కళాశాలకు వెళ్తుండగా, మార్గ మధ్యలో తుర్కయాంజాల్‌లోని ఆరోగ్య దవాఖాన వద్దకు చేరుకోగానే తన వెనుకాల నుంచి లారీ డ్రైవర్ తన వాహనంతో స్కూటీని ఢీకొట్టాడు. దీంతో ఆ లారీ మనోజ్‌రెడ్డి తలపై నుంచి వెళ్లింది. దీంతో తాను అక్కడికక్కడే మృతి చెందాడు. తన వెనుకాల కూర్చున్న మరో తన స్నేహితుడు అన్వేషిత్‌రెడ్డికి గాయాలు అయ్యాయి. మరో వ్యక్తి రోడ్డుపై వెళుతుండగా అతడికి కూడా గాయాలు కావడంతో స్థానికులు దవాఖానకు తరలించారు. మనోజ్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించి కేసు నమోదు చేస్తున్నామని తెలిపారు.

## ఘన నివాళి



చేవెళ్లటౌన్, మార్చి 1: దివంగత రాజేందర్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి శనివారం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు పట్నం అవినాష్‌రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, ముడిమ్యాల మాజీ సర్పంచ్ ప్రభాకర్, చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్లు మాణిక్యరెడ్డి, నర్సింహులు, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు రమేశ్వర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ యాదగిరి, నాయకులు, రవి, ఎల్లయ్య ఉన్నారు.

## వేర్వేరు గ్రామాల్లో ఇద్దరు ఆత్మహత్య

మొయినాబాద్, మార్చి 1: ఒకరు కడుపు నొప్పి భరించలేక ఆత్మహత్య చేసుకోగా.. మరొకరు భార్య పుట్టింటికి వెళ్లిందని మనస్తాపంతో ఉరి వేసుకుని మృత్యువాత పడ్డారు. ఈ ఘటనలు మొయినబాద్ పోలీస్‌స్టేషన్‌లో వేర్వేరు గ్రామాల్లో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామానికి చెందిన వడ్డె నర్సింహులు (65) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం పొలానికి వెళ్లి ఇంటికి వచ్చి భోజనం చేసి పడుకున్నాడు. శనివారం ఉదయం 6 గంటలైనా నిద్ర లేవకపోవడంతో ఆయన సోదరుడు వడ్డె రాజు తన అన్న నర్సింహులు ఇంటికి వెళ్లి చూశాడు. తలుపు తట్టి ఇంట్లోకి వెళ్లి చూసే సరికి ఉరివేసుకుని కనిపించాడు. వెంటనే నగరంలో ఉంటున్న నర్సింహులు భార్య పద్మకు సమాచారం ఇచ్చారు. ఆమె ఇంటికి చేరుకుని పోలీసులకు సమాచారం అందించింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యపై వివరాలు సేకరించారు. కడుపు నొప్పి భరించలేకనే ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఫిర్యాదు చేసిందని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

**మనస్తాపంతో...**

భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిందని తీవ్ర మనస్తాపానికి గురైన ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన శనివారం మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో చోటుచేసుకుంది. సీఐ పవన్ కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మొయినాబాద్ గ్రామానికి చెందిన సురేశ్‌కుమార్(45) కటింగ్ షాప్ నిర్వహిస్తున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు ఉన్నారు. మద్యం మత్తులో తరచుగా భార్య సంధ్యతో గొడవ పడేవాడు. వారం రోజుల క్రితం చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలోని తన పుట్టింటికి వెళ్లి తిరిగి రాలేదు. పిల్లలు హాస్టల్‌లో, భార్య పుట్టింటికి వెళ్లడంతో తీవ్ర మనస్తాపానికి గురై శనివారం సాయంత్రం ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తమ్ముడు నరేశ్ తలుపులు తీసి చూసే సరికి ఉరి వేసుకుని కనిపించాడు. వెంటనే మృతుడి భార్య సంధ్యకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో సంధ్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ దవాఖానకు తరలించామని సీఐ తెలిపారు.

## ఆకట్టుకున్న సైన్స్‌ఫెయిర్



షాద్‌నగర్‌రూరల్, మార్చి 1: విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనతో విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ వెలికితీయొచ్చని ఓ ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆనంద్ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తమ నైపుణ్యంతో వివిధ రకాల ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన పలు నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## నగదు అందజేత

నందిగామ, మార్చి 1: మండల కేంద్రంలోని శివరామాంజనేయ దేవాలయంలో పని చేస్తున్న పుజారులు, సిబ్బందికి కొన్ని నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామానికి చెందిన యువనేత కేషమోని సదర్ శ్రీనుయాదవ్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించి శనివారం దేవాలయ కమిటీ సభ్యులకు రూ.40,000 నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమ్ముకృష్ణ, చంద్రపాల్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ నర్సింహ, బాల్‌రెడ్డి, వెంకటయ్య, లింగం, ప్రభయ్య ఉన్నారు.

## విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలి

ఆమనగల్లు, మార్చి 1: విద్యార్థిని విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని నిత్యజీవితంలో సైన్స్ పట్ల అవగాహన కలిగించాలని టాస్క్ సీవోవో, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అరబిందో ఉన్నత పాఠశాలలో శనివారం వైజ్ఞానిక వస్తు ప్రదర్శన మేళా నిర్వహించారు. కార్యక్రమానికి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మండల విద్యాధికారి పాండు, పాఠశాల చైర్మన్ సుధీర్ రెడ్డి ట్రస్మా సభ్యులతో కలిసి సైన్స్ ఫెయిర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు 100 ప్రాజెక్టులతో విద్యార్థులు సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్నారు. ఇందులో ముఖ్యంగా తెలంగాణ పిండి వంటకాలు, అగ్నిపత్, ఈజిప్ట్, గణిత ఆటలు చూపురులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక వస్తు ప్రదర్శన మేళాతో విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొంది కొత్త ఆవిష్కరణకు తోడ్పాటునందిస్తాయని అన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో మనోవికాసానికి వైజ్ఞానిక వస్తు ప్రదర్శన మేళ ఎంతో తోడ్పటుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఐ ప్రమోద్‌కుమార్, ఎస్‌ఐ వెంకటేష్, ట్రస్మా సభ్యులు అల్లాజీగౌడ్, శివలింగం, శ్రీను, మహమ్మద్, వెంకటేష్, నిరంజన్, సుదర్శన్‌రెడ్డి, శ్రీరాం, పాఠశాల ఉపాధ్యాయులు భాస్కర్, నరేష్, నజీర్, హైమావతి, సునీత, రాధా, సౌమ్య, స్వప్న, సౌజన్య, యామిని, దివ్య, తేజ, లలిత, శారదా, లక్ష్మీ, ప్రసన్న, సంధ్య, సింధు, లావణ్య, బాలమణి, శోభా, ప్రేమలత ఉన్నారు.